ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023
5
కర్నూలు

మలేరియా నియంత్రణపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

ఆరోగ్యశ్రీకి బకాయిలు

- 15 నెలలుగా అందని బిల్లులు - మే 1 తర్వాత సేవలు ప్రశ్నార్థకమే

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఆరోగ్యశ్రీకి ఆస్పత్రులకు బకాయిలు పేరుకుపోతున్నాయి. 15 నెలలుగా ఆస్పత్రులకు బిల్లులు అందలేదు. దీంతో మే 1 తర్వాత రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు ప్రశ్నార్థకంగా మారాయి.

ఆరోగ్యశ్రీ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు విలవిల్లాడుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 69 ప్రయివేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వీటికి ఎప్పటికప్పుడు బకాయిలు పడుతూనే ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా అవి రూ.500 కోట్లు.. లేదంటే రూ.600 కోట్ల వరకూ మాత్రమే ఉండేవి. కానీ రూ.1,400 కోట్లు బకాయి పడడం ఆరోగ్యశ్రీ చరిత్రలోనే లేదు. ప్రస్తుతం సిఎఫ్‌ఎంఎస్‌లో దాదాపు రూ.600 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా సిఇఒ లాగిన్ నుంచి సిఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయడానికి మరో రూ.300 కోట్ల బిల్లులు సిద్ధంగా ఉన్నాయి. నెట్‌వర్క్ ఆస్పత్రులు, ప్యానల్ డాక్టర్లతో పాటు వివిధ దశల్లో మరో రూ.500 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. పెండింగ్‌లో ఉన్న రూ.600 కోట్ల విలువైన బిల్లులు క్లియర్ చేస్తే తప్ప మిగతా రూ.900 కోట్ల బిల్లులను అందులో అప్‌లోడ్ చేయరు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు చివరిగా గత జనవరిలో రూ.300 కోట్లు విడుదల చేశారు. ఆ తర్వాత రూపాయి కూడా రాల్చలేదు. మరోవైపు ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ కలిపి ప్రతి నెలా దాదాపు రూ.25 నుంచి రూ.30 కోట్ల విలువైన బిల్లులు ట్రస్ట్‌కు వస్తున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తే ఇదేమీ పెద్ద మొత్తం కాదు. కానీ బకాయిలు పెట్టుకుని కూర్చోవడంతో బిల్లులు పెరిగిపోతున్నాయి. నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయి చెల్లింపులకు ఆయుష్మాన్ భారత్ నిధులను విడుదల చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎ నుంచి ట్రస్ట్‌కు గత ఆగస్టులో రూ.137 కోట్లు, తర్వాత నవంబరు, డిసెంబరు మధ్య మరో రూ.200 కోట్లు వచ్చాయి. ట్రస్ట్ ఆ నిధులనే ఆస్పత్రులకు సర్దుబాటు చేసింది. కేంద్రం ఏటా ఆయుష్మాన్ భారత్ కింద రాష్ట్రానికి దాదాపు రూ.450 కోట్లు విడుదల చేస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ నిధులు విడుదల చేయలేదు. ఖజానా ఖాళీ అవడం, కేంద్రం నిధులు ఆపేయడంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆస్పత్రులకు చెల్లింపులు నిలిపివేసింది. బిల్లుల విడుదలలో కూడా ట్రస్ట్ అధికారులు ఆటలాడుతున్నారు. ఉదాహరణకు ఒక ఆస్పత్రికి దాదాపు రూ.5 కోట్ల బిల్లులు పెండింగ్ ఉంటే.. అందులో రూ.కోటి లేదా 2 కోట్ల విలువైన బిల్లులు మాత్రమే చెల్లించారు. మిగిలిన 3 కోట్లు పెండింగ్ బిల్లుల్లోకి నెట్టేశారు. దీనిపై ప్రశ్నిస్తే.. మొన్ననే కదా రూ.2 కోట్లు ఇచ్చామంటూ దాట వేసే ధోరణిలో మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని ప్రతి నెట్‌వర్క్ ఆస్పత్రిదీ ఇదే పరిస్థితి.

మే 1నుంచి వైద్య సేవలు అందించలేం...

బకాయిలు చెల్లించకుంటే మే 1 నుంచి వైద్య సేవలు అందించలేమంటూ ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్.. ట్రస్ట్ సిఇఒకు లేఖ రాసింది. ఎంఒయు ప్రకారం బకాయిలు మొత్తం విడుదల చేయాలని, ఏప్రిల్ నుంచి ఆరోగ్యశ్రీ ప్యాకేజీలు 25 శాతం పెంచాలని, ఈ నిర్ణయం వెంటనే తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యంతో అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేయాలని, స్కీమ్‌కు సంబంధించిన అన్ని సమస్యలూ చర్చించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మే 1 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు అందించలేమని తేల్చి చెప్పారు. ఆరోగ్యశ్రీ సిఇఒ హడావుడిగా ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. బకాయిలు విడుదల చేయడానికి కొంత సమయం కావాలని కోరారు. 25 నాటికి బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నేడు బిల్లులు వేయకపోతే ఆరోగ్యశ్రీ సేవలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి.

మలేరియా నివారణకు చర్యలు

- ప్రతి శుక్రవారమూ డ్రై డే పాటించాలి
- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

మలేరియా, డెంగీ వంటి జ్వరాలను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మలేరియా, డెంగీ వ్యాధులు ప్రాణాంతకమైనవని తెలిపారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వ పరంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మలేరియా, డెంగీ వంటి జ్వరాలను కలుగజేసే దోమలు తాగునీటిలో మాత్రమే గుడ్లు పెడతాయన్నారు. టైర్స్, కొబ్బరి చిప్పలు, వాడని ఎయిర్ కూలర్లలో నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టడం వల్ల ఈ వ్యాధులు వస్తాయని తెలిపారు. వీటిని ఇంటి పరిసరాల్లో లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారమూ నీటి నిల్వలను ఖాళీ చేసి, ఆరబెట్టి, నీటి నిల్వల మీద మూత ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలమయినా అక్కడక్కడ కేసులు ఉన్నాయని, వర్షాలు పడితే కేసులు పెరిగే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, విద్య, గ్రామీణ నీటి సరఫరా, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించిన కరపత్రాలను సచివాలయాలు, వాలంటీర్లు, అంగన్వాడీ, ఆశా, గ్రామ, మండల స్థాయి అధికారుల ద్వారా ఇంటింటికీ చేర్చి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామగిడ్డయ్య, జిల్లా టిబి నివారణ అధికారి డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ నూకరాజు పాల్గొన్నారు.

‘అప్పర్ భద్ర’కు వ్యతిరేకంగా ఉద్యమం

- రాయలసీమ అభివృద్ధిపై పార్టీలకతీతంగా ఏకతాటిపైకి రావాలి
- రాయలసీమ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ కర్తవ్య దీక్ష
- మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాసంఘాల నాయకులు హాజరు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్ణాటకలో చేపడుతున్న ‘అప్పర్ భద్ర’కు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని రాయలసీమ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రాయలసీమ డిమాండ్ల సాధనకు, నీరు, నిధులు, నియామకాలు సమానంగా జరగాలని, రాయలసీమ అభివృద్ధి జరగాలని కోరుతూ సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో రాయలసీమ స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన రాయలసీమ కర్తవ్య దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి జెసి.దివాకర్ రెడ్డి, శైలజా నాథ్, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్, తెలంగాణ ప్రముఖ ప్రజా గాయకులు గద్దర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి రెడ్డి, గంగుల ప్రతాప్ రెడ్డి, సిపిఐ నాయకులు రామచంద్రయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జెసి.దివాకరరెడ్డి మాట్లాడారు. రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఇప్పటికే చాలా నష్టం జరిగిందని, ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. అవసరమైతే ప్రత్యేక రాష్ట్రం కాకున్నా రాయల తెలంగాణ కోసం పోరాడాలని తెలిపారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి త్వరలో కార్యాచరణ రూపొందించి నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. శైలజానాథ్ మాట్లాడుతూ... ఇప్పటికే రాయలసీమకు నష్టం జరిగిందని, రాయలసీమ నాయకులు కలిసి రావాలని కోరారు. రాయలసీమ కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి నష్టాలూ జరగవని తెలిపారు. సిద్ధేశ్వరం దగ్గర బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణం జరగాలని, అప్పర్ భద్రను నిలిపివేసి రాయలసీమకు నికర జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ఉద్యమాన్ని మరింత పెంచేలా ఏకరూప కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ రాయలసీమ అభివృద్ధికి కలిసి పోరాడాలని, రాయలసీమ హక్కులను సాధించుకోవాలని తెలిపారు. రాష్ట్రాన్ని పరిపాలించిన టిడిపి, వైసిపి రెండూ ఒకటేనన్నారు. రాయలసీమను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ముందుకొచ్చిన పార్టీలను గెలిపించాలని తెలిపారు. ఒక్క నీటి ప్రాజెక్టు కానీ ఇప్పటికీ రాలేదని, వలసలు నేటికీ ఆగడం లేదని చెప్పారు. యువతకు ఉద్యోగాల్లేక పట్టణాలకు వలస వెళు న్నారని తెలిపారు. రాయలసీమ ఉద్యమానికి కలిసి వస్తామన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ... రాయలసీమ జిల్లాల్లో ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదని, కేంద్ర ప్రభుత్వం రాయలసీమ, ఆంధ్రప్రదేశ్‌పై శీతకన్ను వేసిందని విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి జరగాలంటే అందరూ కలిసికట్టుగా ఒకే వేదికపైకి రావాలని కోరారు. రాష్ట్రంలో 18 లక్షల పంపుసెట్లుంటే రాయలసీమలోనే 12 లక్షలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమకు న్యాయం చేసేదాకా పోరాడాలన్నారు. అనంతరం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. రాయలసీమ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తామని, సిద్ధేశ్వరం తీగల వంతెన లేకుండా బ్రిడ్జి కం బ్యారేజి నిర్మించాలని కోరారు. అప్పర్ భద్రను నిలిపివేసి రాయలసీమకు రావాల్సిన నీటి వాటా కేటాయింపు జరగాలన్నారు. సాగు నీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పాలకులు ఆలోచించి రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని, లేకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాయలసీమ డిమాండ్లు నెరవేర్చకుంటే భవిష్యత్తులో చల్లో ఢిల్లీ కూడా నిర్వహిస్తామని తెలిపారు. విద్యాసంస్థల అధినేతలు కెవి.సుబ్బారెడ్డి, పుల్లయ్య, కోట్ల హరి చక్రపాణి రెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు, మాజీ డిజిపి నాయక్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నాయకులు

రాష్ట్రానికి అన్యాయం చేసిన

బిజెపిని తరిమి కొట్టండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జొహరాపురంలో సోమవారం ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం నాయకులు విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయి, సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, సిపిఐ నగర నాయకులు మహేష్ మాట్లాడారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని, అందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ దేశాన్ని ఎప్పుడూ లేనివిధంగా అప్పుల ఊబిలో ముంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని విమర్శించారు. ఇన్ని అప్పులు చేసినప్పటికీ ఈ దేశంలో ఉండే ఏ ఒక్కరి జీవితాలు బాగుపడిన చరిత్ర లేదని, అప్పులు చేసి తెచ్చిన డబ్బులు ఎక్కడికెళ్లాయని ప్రశ్నించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలోని రైల్వే వ్యాగన్ వర్క్ షాపునకు ఒక్క పైసా నిధులు కేటాయించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఒక్క పైసా నిధులు కేటాయించ లేదని, విశాఖను రైల్వే జోన్ చేయలేదని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉండే మేధావి వర్గాన్ని, రచయితలను, విప్లవ కారులను జైలులో పెట్టి ఆయన మూర్ఖత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. మోడీ హయాంలో బాగుపడింది ఎవరయ్యా అంటే అదాని, అంబనిలు తప్ప, ప్రజలు ఎవరూ బాగుపడిన చరిత్ర లేదని చెప్పారు. దేశంలో అనేక శాఖలుగా విస్తరించిన ఆంధ్ర బ్యాంకును విలీనం పేరుతో యూనియన్ బ్యాంకులో కలపడం రాష్ట్రానికి అన్యాయం చేయడం కాదా అని ప్రశ్నించారు. దేశాన్ని లూటీ చేసి స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని బయటకు తీసి ప్రజల ఖాతాల్లో జమ చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ మాటలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. సిపిఎం నాయకులు అబ్దుల్ దేశాయి, సిపిఎం నగర కమిటీ సభ్యులు రంగస్వామి, సిపిఐ నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు. **కర్నూలు (హాస్పిటల్) :** ఓర్వకల్లు గ్రామంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న అధ్యక్షతన వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడారు. దేశం బాగుపడాలంటే నరేంద్ర మోడీని గద్దె దింపాలని తెలిపారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత చార్జీలు విపరీతంగా పెంచుతున్నారని విమర్శించారు. చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యపుస్తకాల్లో గాంధీ, భగత్ సింగ్ లాంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తీసివేసి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను దేశ ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు రాజు, సిద్ధయ్య, మల్లికార్జున, చిన్న, అజేంద్ర, వెంకటేశ్వర్లు, రమేష్, శేషాద్రి, చిన్న నవీన్ పాల్గొన్నారు. అలాగే నగరంలోని కృష్ణానగర్, అబ్బాస్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీరామ కాలనీ, గుత్తి పెట్రోల్ బంక్, శరీన్ నగర్ ఏరియా, బాలాజీ నగర్, శారద నగర్, రామకృష్ణ కాలనీ, రామచంద్ర నగర్‌లో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు, కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.సాయి బాబా, కె.సుధాకరప్ప, సిపిఐ నగర నాయకులు వి.శ్రీనివాసరావు మాట్లాడారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి, కల్లూరు కాలనీల ప్రజలకు రోజూ తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా 25న సాయంత్రం 6 గంటలకు కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు జి.ఏసు, లక్ష్మయ్య, అక్బర్ బాషా, శ్రీనివాసులు, రవి, దేవేంద్ర, వెంకటస్వామి, మహేంద్ర, లాజరు, రామకృష్ణ, రాజు, లక్ష్మన్న పాల్గొన్నారు.

ప్రచార భేరిలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

గూడూరు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.ప్రసాద్ గౌడ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : కర్నూల్ నగరపాలక సంస్థలో స్వచ్ఛ సర్వేక్షన్ స్పెషల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎస్. ప్రసాద్ గౌడ్‌ను గూడూరు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేస్తూ అనంతపురం రీజినల్ డైరెక్టర్ కం అప్లై కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సోమవారం ప్రమోషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గూడూరు ఫుల్ అడిషనల్ చార్జి కమిషనర్‌గా మళ్లీ ఉత్తర్వులు జారీ చేసే వరకు పని చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఏడాదిగా మరమ్మతులకు నోచని రోడ్డు

- పట్టణ పౌర సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : గత ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుతం ఆర్థిక, ప్రణాళిక శాసనసభ శాఖామాత్యుల ఆఫీసు ఎదుట గతేడాది నుండి పైపులైను లీకేజై, గుంతలు పడి ప్రజలకు అసౌకర్యంగా ఉన్నా ప్రజా ప్రతినిధులు కానీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, జి.లక్ష్మన్న, ఎం.నాగరాజు, ఎ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఆ ప్రాంతంలో పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉప ముఖ్యమంత్రి ఆఫీసు ఉందనే పేరుతో రూ.కోట్లు ఖర్చుపెట్టి రోడ్డు నిర్మించారని చెప్పారు. పైపులైన్ పేరుతో సిమెంట్ రోడ్డు తవ్వి వదిలేశారన్నారు. రోడ్డు గుంతలు పడి, పైపులైను లీకేజీతో రోడ్డుపై నీరు నిలిచి, గుంతలు పడ్డా గడపగడపకు ప్రభుత్వం జగనన్నే మా నమ్మకం లాంటి కార్యక్రమాలకు సంబంధం లేదా అని ప్రశ్నించారు. అదే ప్రాంతంలో రోడ్డు డివైడర్లకు లక్షల్లో పెంచి రంగులు కొడుతున్న అధికారులకు ఈ గుంతలు కనపడడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసులు, టిసి.కేశన్న తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలను పరిశీలిస్తున్న బృందం

అభివృద్ధికి లక్ష్యాల సాధన అవసరం

- గ్రామ పంచాయతీలు ఆదర్శంగా నిలవాలి
- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

గ్రామాల్లో సమతుల్య అభివృద్ధికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ఎంతో అవసరమని, వ్యవస్థ స్థిరీకరణ కోసం ఇవి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీలకు, సెక్రటరీలకు జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులకు, ఇతర ప్రజాప్రతినిధులకు 30వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ సర్పంచులు ధైర్యంగా వారు చేసిన అభివృద్ధి పనులను సమావేశాల్లో తెలిపే విధంగా ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలన్నారు. అభివృద్ధిని ఇంకా ఎక్కువ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రవేశ పెట్టారన్నారు. పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన, బాలహిత, నీటి సమృద్ధి, పరిశుభ్రమైన హరిత, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజికంగా సురక్షితమైన, సుపరిపాలన, మహిళ స్నేహపూర్వక పంచాయతీ అనే 9 అంశాల ఆధారంగా ఉత్తమ పంచాయతీల ఎంపిక జరిగిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 27 అవార్డులు వచ్చాయని, వాటిలో నంద్యాల జిల్లాకు 16 రాగా, కర్నూలు జిల్లాకు 11 వచ్చినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సాధించిన అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు చేసిన కృషిని మనం అభినందించు కుంటున్నట్లు తెలిపారు. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ మనకు గ్రామాల్లో ఉందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్ళినప్పుడు చాలా శాతం వృద్ధులకు ఐరిస్ పడటం లేదని, అందుకుగాను పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 9 అంశాలలో ఉత్తమ ప్రతి కనబరిచి 11 గ్రామ పంచాయతీల సర్పంచులకు ప్రశంసపత్రాలు, అవార్డులను ప్రదానం చేశారు. హస్ ట్యాక్స్ కలెక్షన్‌ను వంద శాతం వసూలు చేసిన డిఎల్పిఓ తిమ్మక్క, శ్రీకాంత్ చౌదరిలను శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను, పాణ్యం ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్‌ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ప్రశంసాపత్రం, అవార్డులను ప్రదానం చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎమ్మెల్యే తదితరులు

సర్పంచులకే చెక్ పవర్

- గ్రామాల అభివృద్ధికి చర్యలు
- ఆదోనిలో పల్లె ప్రగతి కోసం మీ లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/ఆదోని రూరల్

టిడిపి అధికారంలోకి రాగానే సర్పంచులకే చెక్ పవర్ ఇస్తామని, గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదోని మండలం పెద్ద తుంబలం క్రాస్ వద్ద “పల్లె ప్రగతి కోసం మీ లోకేష్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానం ఇచ్చారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంబీరం పంచాయతీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీముత్యాలరావు ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గ్రామాలను, పట్టణాలకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక మేజర్ పంచాయతీలపై ప్రత్యే శ్రద్ధ పెడతామన్నారు. వైసిపి పాలనలో సర్పంచులకు పని లేకుండా చేస్తున్నారని, ఎమ్మెల్యేలు దోపిడీ పనుల్లో మునిగారు తప్ప, గ్రామాల అభివృద్ధిపై దృష్టి లేదని తెలిపారు. గౌరవవేతనం, సర్పంచులకు గౌరవాన్ని పెంచుతామని, పేద సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. “రాజకీయాలపై ఏ ఒక్కరికీ విరక్తి రాకూడదు. నాపై 20 కేసులు పెట్టినా నేను విసుగు చెందలేదు. మనం నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి పోరాడాలి. కష్టకాలంలో పోరాడితేనే మన రాటు తేలతాం. కలిసికట్టుగా పోరాడాలి, సమస్యల్ని పరిష్కరించుకోవాలి.” అంటూ ఓ ప్రశ్నకు లోకేష్ జవాబు ఇచ్చారు. పంచాయతీల కరెంట్ బిల్లులు ఎవరూ కట్టొద్దని, తాము వచ్చాక రద్దు చేస్తామని తెలిపారు.

యువగళంలో నేడు...

8.00 – పెద్ద తుంబళం క్రాస్ విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం.
8.20 – మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
8.30 – గవిగట్టు క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.05 – బాపులదొడ్డి క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.55 – పేకలబెట్ట క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
12.00 – కోసిగిలో స్థానికులతో మాటామంతీ.
12.30 – కోసిగి యల్లమ్మ దేవాలయం సమీపంలో భోజన విరామం.

సాయంత్రం

5.00 – కోసిగి యల్లమ్మ దేవాలయం వద్ద బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.
6.15 – కోసిగి బస్టాండు వద్ద స్థానికులతో సమావేశం.
6.25 – కోసిగి తేరుబజార్ వద్ద షాప్ కీపర్లతో భేటీ.
7.00 – కోసిగి చింతకుంట క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
7.10 – కోసిగి శివారు విడిది కేంద్రంలో బస.

మాట్లాడుతున్న నారా లోకేష్

కనుల పండువగా
బసవేశ్వర స్వామి రథోత్సవం
- హాజరయిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం స్వగ్రామమైన గుమ్మనూరులో బసవేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఆయన వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, సోమవారం సర్పంచి పచ్చర్లపల్లి లక్ష్మీదేవి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మంత్రి గుమ్మనూరు జయరాం స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి నిరుపేద కుటుంబం సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. గత చంద్రబాబు పరిపాలనలో వర్షాల్లేక కరువు విలయతాండవం చేసిందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. ఎస్‌ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సొసైటీ ఛైర్మన్ దేగులపాడు మల్లికార్జున, ఏరూరు రంగస్వామి, షేకన్న, సతీష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న మంత్రి గుమ్మనూరు

స్వపరిపాలనకు పంచాయతీరాజ్ చట్టం
- సర్పంచి అయ్యమ్మ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

గ్రామ స్వపరిపాలన కోసం 1994లో పంచాయతీ రాజ్ చట్టాన్ని తెచ్చారని కోసిగి మేజర్ పంచాయతీ సర్పంచి ఎస్.అయ్యమ్మ, ఇఒఆర్‌డి హరుణ్ రషీద్, వైసిపి మండల సీనియర్ నాయకులు ఎస్.మాణిక్యరాజ్ తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. వార్డు సభ్యులు కె.రాముడు, వైసిపి యువ నాయకులు ఎస్.రాజేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పంచాయతీలకు నిర్దేశించిన తొమ్మిది అంశాల నుంచి వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తాటికొండ వెంకటేష్, తోటయ్య, సోమేశ్, రామదాసు, గోపాల్, వెంకట నరసమ్మ, గోనెగండ్ల పంచాయతీ సర్పంచి హైమావతి, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబు, భాస్కర్‌కు ప్రశంసా పత్రాలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. సతీష్, కిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోసిగి సర్పంచి అయ్యమ్మ

'మిషన్ వాత్సల్య'కు తిప్పలు...
- ఇబ్బంది పడుతున్న దరఖాస్తుదారులు - కార్యాలయంలో కనిపించని అధికారులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

దరఖాస్తులను స్వీకరించడానికి కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదు. మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా స్పాన్సర్‌షిప్ కార్యక్రమంలో అనాథ బాలలకు ఆర్థిక సహాయం అందించనున్నారు. అనాథ బాలలకు విద్య, ఆరోగ్యం, అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడేలా మిషన్ వాత్సల్య పథకాన్ని రూపొందించారు. మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 26 చివరి తేదీగా ప్రకటించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారులను ఆర్థికంగా ఆదుకోవడానికి, కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఉపయోగపడేలా ఆర్థిక సహాయం అందిస్తారు. స్పాన్సర్ షిప్ ద్వారా ఎంపికైన పిల్లలకు నెలకు రూ.4 వేలు చెల్లిస్తారు. ఈ నెల 26 చివరి తేదీ కావడంతో ఐసిడిఎస్ రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయానికి దరఖాస్తుదారులు తరలివచ్చారు. కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఒ, సూపర్‌వైజర్లు అందుబాటు లేకపోవడంతో దరఖాస్తుదారులు నిరాశ చెందారు. దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండి తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కనీసం తాగునీరు, కుర్చీలు కూడా లేకపోవడంతో దరఖాస్తుదారుల బంధువులు, తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. అధికారులు స్పందించి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులను, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కార్యాలయం ముందున్న దరఖాస్తుదారులు

ఆదోనిలో ఒక్కసారిగా
మారిన రాజకీయ పరిణామాలు
- ప్రమాణాల వరకు పరిస్థితి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గంలో ఇన్నాళ్లుగా ప్రతిపక్షం, పాలకపక్షం ఒకరిపైఒకరు విమర్శలు చేసుకున్న దాఖలాలు లేవు. తాజాగా నారా లోకేష్ ఆదోని పాదయాత్ర సందర్భంగా ఆ పార్టీకి చెందిన కొందరు నాయకులు 'గో బ్యాక్' అంటూ లోకేష్‌కు నిరసన సెగ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిపై అతని కుటుంబ సభ్యులపై ఘాటుగా విమర్శలు చేయడంతో ఒక్కసారిగా ఆదోనిలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆదోనికి విచ్చేసిన నారా లోకేష్ కడితోటలో జరిగిన బహిరంగ సభలో ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేలు ఒకరు కాదు ముగ్గురని, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఉద్దేశించి విమర్శించారు.

ఆదోని పట్టణంలో, నియోజకవర్గంలో కబ్జాలు, సెటిల్‌మెంట్లు, భూ దందాలు, కర్ణాటక మద్యం వంటి అవినీతి కార్యకలాపాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తనయుడు పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దీనిపై ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి శనివారం ఘాటుగానే స్పందించారు. లోకేష్ మొదట ఎమ్మెల్యేగా గెలవాలని, తర్వాత తమపై విమర్శలు చేయాలని తెలిపారు. తాము కబ్జాలకు పాల్పడలేదని, టిడిపి నాయకులే కబ్జా చేశారని చెప్పారు. పట్టణ సమీపంలోని సర్వే నెంబరు 352పై కూడా లోకేష్ ఎమ్మెల్యే భూ బాగోతం గురించి విమర్శలు గుప్పించడంపై స్పందించిన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి... గతంలో 352 సర్వే నెంబర్లలోని నాలుగెకరాల భూమిని తీసుకొని ప్లాట్ వేసింది టిడిపి నాయకులని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేసి ఒక్కో వ్యక్తిని పిలిచి ఒక సెంట్‌కు రూ.1.60 లక్షలు బాధితులకు ఇచ్చామని చెప్పారు. తాము సమస్యను పరిష్కరిస్తుంటే లోకేష్ విమర్శలు చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఉమాపతి నాయుడు... తాను ఎవరి దగ్గర రూ.100 కూడా అక్రమంగా సంపాదించలేదని తెలిపారు. దీనికి ఉరుకుంద ఈరన్న స్వామి, తిరుపతి వెంకటేశ్వర స్వామి, లేదంటే ఆదోనిలోని పెద్ద మసీదులో తాను, తన కుటుంబ సభ్యులతో ప్రమాణం చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కూడా ప్రమాణం చేస్తారా అని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఎన్నికలకు ఏడాది సమయం ఉన్నా ఇప్పుడే ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తూ హోరాహోరీగా ప్రచారం, విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంపై ఆదోని నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. 352 సర్వే నెంబర్‌లో ప్లాట్లు ప్రస్తుతం సెంటు రూ.8 లక్షల వరకు ఉందని, కేవలం రూ.1.60 లక్షలతో సరిపెట్టడం ఏమిటని బాధితులు వాపోతున్నారు. స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇప్పటికైనా న్యాయం చేస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇన్నాళ్లు గోప్యంగా స్నేహాన్ని కొనసాగించిన నాయకులు ఒక్కసారిగా ప్రమాణాల పేరుతో సవాల్ విసురుకోవడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

మాట్లాడుతున్న ఉమాపతి నాయుడు

పంచాయతీ కార్మికుల సేవలు మరువరానివి
- వైసిపి మండల కన్వీనర్ ప్రహ్లాదచారి

ప్రజాశక్తి - కౌతాళం

గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల సేవలు మరువరానివని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్ పేర్కొన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు సేవలు అందించడంలో పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, తాగునీటి సరఫరా, వీధిలైట్లు నిర్వహణ సిబ్బంది నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. సేవలను గుర్తించి శాలువా, పూలమాలలతో సన్మానించారు. తోవి పంచాయతీలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచి నరసప్ప, పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డిలు గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌతాళంలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచి తిక్కయ్య, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, మాజీ సర్పంచి అవతారం, చౌదరి బసవరాజు, ఉమాపతి, వడ్డే రాముడు పాల్గొన్నారు.

సిబ్బందిని సన్మానిస్తున్న నాయకులు

గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుదాం
- సర్పంచి గోవిందరాజులు

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామం అభివృద్ధి చెందాలంటే ఒకరికొకరు సహకరించుకొని ముందుకెళ్లాలని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సర్పంచి గోవిందరాజులు సూచించారు. సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బాలన్న ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధిలో తొమ్మిది అంశాలపై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. వాలంటీర్లు అందరూ సచివాలయ అధికారులతో సమన్వయంతో పనులు చేయించుకోవాలని తెలిపారు. వాలంటీరు పరిధిలో ఉన్న 50 ఇళ్లలో ఏ సమస్య వచ్చినా పూర్తి అవగాహన కల్పించి పరిష్కరించాలని చెప్పారు. గ్రామంలో సమస్య వస్తే సర్పంచి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకంగా పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. మహిళ సంరక్షకులు రేణుకమ్మ, సర్వేయర్ రోజా వాణి పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా కోటకొండ
ప్రజాశక్తి - దేవనకొండ

మండల స్థాయి ఉత్తమ పంచాయతీగా పి.కోటకొండ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ గౌరీ దేవి, ఇఒఆర్‌డి సూర్య నారాయణ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.కోటకొండ సర్పంచి తిమ్మక్కకు అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడారు. పారిశుధ్య చర్యలు, గ్రామ అభివృద్ధికి చేపడుతున్న పనుల్లో సర్పంచి కృషి చేయడం వల్లనే అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సుంకన్న పాల్గొన్నారు.

సర్పంచి తిమ్మక్కకు అవార్డు అందిస్తున్న ఎంపిడిఒ

నందవరం టిడిపిలో
రసవత్తరంగా మారిన రాజకీయం..!
- దూరంగా ఉన్న నాగరాజు గౌడ్ మాజీ ఎమ్మెల్యే బీవీ చెంతకు
- పార్టీకి దూరం కానున్న మాధవ రావు దేశాయి
- లోకేష్ పాదయాత్ర సమయంలో పార్టీలో గందరగోళం

ప్రజాశక్తి - నందవరం

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఒకే పార్టీలోని నాయకుడు ఇన్ని రోజులు దూరంగా ఉండి ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో దగ్గర కావడంతో, పార్టీలోని మరో నాయకుడు పార్టీకి దూరం కానున్నారని సమాచారం అందడంతో టిడిపిలో గందరగోళం నెలకొంది.

నందవరం మేజర్ పంచాయతీ టిడిపికి కంచుకోటగా మారింది. 2014 ఎన్నికల్లో ప్రస్తుత టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జె.నాగరాజు గౌడు టిడిపి గెలుపు కోసం కృషి చేశారు. 2019 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డితో మనస్పర్థలు రావడంతో నాగరాజు గౌడ్, ఆయన భార్య జడ్‌పి వైస్ ఛైర్మన్ పుష్పవతి బీవీకి దూరంగా ఉంటున్నారు. అదే సమయంలో గడిచిన నాలుగేళ్లల్లో టిడిపిలో మాధవరావు దేశాయి ప్రముఖ పాత్ర పోషించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాగరాజు గౌడు బీవీ.జయ నాగేశ్వర రెడ్డి చెంతకు చేరడంతో మాధవ రావు దేశాయి బీవీకి దూరం కానున్నట్లు సమాచారం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్న తమను కాదని వేరే వారిని చెంతకు చేర్చుకుంటే కష్టపడిన తమకు గుర్తింపు ఏదని ఆయన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మాధవరావు దేశాయికి నందవరంలోనే కాకుండా వివిధ గ్రామాల్లో కూడా వ్యక్తిగత పరిచయాలు ఎక్కువగా ఉన్నాయి. వారంలో జరగబోయే లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా పాల్గొనకుండా నిరసన వ్యక్తం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనుచరులు తెలుపుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీవీకే పట్టాం కడతారన్న సమయంలో పార్టీలో వర్గ విభేదాలు మరోసారి బయటపడడంతో ఏమవుతుందోనని టిడిపి కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అనుచరులతో బీవీని కలిసిన నాగరాజు గౌడ్

లోకేష్ బహిరంగ సభను జయప్రదం చేయండి
- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

కోసిగిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ నిర్వహించే యువగళం పేరుతో పాదయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలను చైతన్యం చేసేందుకు నిర్వహిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగుతోందని తెలిపారు. మంగళవారం పెద్దకడబూరు మండలం గవిగట్టు నుంచి మొదలవుతుందని చెప్పారు. సాయంత్రం 4 గంటలకు కోసిగిలో బహిరంగలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 25, 26, 27న లోకేష్ పాదయాత్ర నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు.

మే 31న 'చలో ఢిల్లీ'
- వాల్మీకుల సంకల్ప దీక్షను జయప్రదం చేయండి
- విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - హాలహర్వి

మే 31న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు కోరారు. సోమవారం హాలహర్విలో విఆర్‌పిఎస్ నాయకులు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ గత మార్చి 24న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్‌లో ఎస్టీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు పోరాడతామని చెప్పారు. గత 15 ఏళ్లుగా విఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం, వాల్మీకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడుతున్నామని తెలిపారు. ఆస్పరి లక్ష్మీనారాయణ, కృష్ణ, ఆలూరు తాలూకా ఉపాధ్యక్షులు బాపురం కృష్ణ, మోకా మల్లికార్జున, రామాంజనేయులు, హర్ధగేరి చింతకుంట సొసైటీ ఛైర్మన్ శీనప్ప పాల్గొన్నారు.

కబడ్డీ విజేత ఫిలిప్స్ జట్టు
ప్రజాశక్తి - ఆదోని

ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని ఉప్పరహాల్ గ్రామంలో శ్రీబసవ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆదోనికి చెందిన ఫిలిప్స్ జట్టు పెద్దహరివాణం జట్టుపై విజయం సాధించి విజేతగా నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన ఫిలిప్స్ జట్టుకు రూ.25 వేలు, రెండో స్థానంలో నిలిచిన పెద్దహరివాణం జట్టుకు రూ.15 వేల నగదును అందించినట్లు సోమవారం నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన ఫిలిప్స్ జట్టు క్రీడాకారులకు ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఎస్.అమర్, ప్రకాష్, జయరాం, రామాంజి, నాగరాజు, దుబ్బ, మారి, ఎల్లప్ప, పరిష, రవి కుమార్ అభినందనలు తెలిపారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం
ఎమ్మిగనూరు : మండలంలోని కలుగొట్ల గ్రామంలో వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి కెవిపిఎస్ నాయకులు చర్యలు చేపట్టారు. సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు దేవ సహాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తి తీరడానికి చలివేంద్రం ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు, ప్రజాసేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఎం.రాజు, ఈరన్న, రవి, రంగన్న, ఈరన్న చారి పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దేవ సహాయం

అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించండి
- డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి

ప్రజాశక్తి - ఆదోని

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన నిర్వహించారు. డివిజన్ స్థాయిలో అర్జీలు స్వీకరిస్తూ సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేస్తూ సోమవారం వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్‌ఎల్‌ఎలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సత్యవతి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, వ్యవసాయ శాఖ ఎడి గిరీష్, ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, రీ సర్వే తహశీల్దార్ పెద్దయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుం తగ్గించాలి
- కమిషనర్‌కు డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుం తగ్గించి, తాగునీటి సౌకర్యం కల్పించాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, నాగరాజు మాట్లాడారు. మానసికోల్లాసం, వినోదం కోసం, కుటుంబ సభ్యులు సంతోషంగా గడిపేందుకు ఆహ్లాదకరమైన పార్కులు లేవని తెలిపారు. వేసవిలో సంవత్సరానికి ఒకసారి వేసే ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుం అధికంగా వసూలు చేయడం తగదన్నారు. అధిక వసూలుతో నిరుపేదలు ఎగ్జిబిషన్ చూసేందుకు నోచుకోవడం లేదన్నారు. ప్రవేశ రుసుం తగ్గించి నిరుపేదలు ఆహ్లాదం, సంతోషం పొందేందుకు సహకరించాలని కోరారు. నాయకులు సతీష్, సాయి మోహన్ ఉన్నారు.

మోడీ విషపూరిత విధానాలను తిప్పికొడదాం..
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ విషపూరిత విధానాలను తిప్పికొట్టి రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. సోమవారం గోనెగండ్లలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని ఆనంద్ బాబు ప్రారంభించారు. ప్రచార భేరి సభలు బస్టాండ్ సెంటర్‌లో ప్రారంభమై వైఎస్‌ఆర్ సర్కిల్, గంజహళ్లి రోడ్, చింతల మునిస్వామి గుడి, పెద్ద కట్ట, సంతబజార్, బీరప్ప గుడి, ఎస్సీ కాలనీ, స్టేట్ బ్యాంక్ సెంటర్లలో సాగాయి. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మునిస్వామి, ఈరన్న మాట్లాడారు. తెల్లవారిని తరిమికొట్టి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడంతో పాటు, రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ హక్కులను సాధించుకున్నామని తెలిపారు. నేడు మోడీ, అమిత్ షాల నాయకత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రజలకు దక్కాల్సిన రాజ్యాంగ హక్కులన్నీ ధ్వంసం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతోందని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పాలిస్తున్న బిజెపిని ఇంటికి సాగనంపేదాకా ప్రజలను మరింత ఐక్యం చేసి పోరాడాలని కోరారు. ప్రచార భేరికి న్యాయవాదులు చంద్రశేఖర్, వెంకటేష్‌లు మద్దతు తెలిపారు. డేవిడ్ రాజు, ఐరన్ బండ దేవదాస్, గోనెగండ్ల మారేష్, నరసింహుడు, పెద్ద నేలటూరు పెద్ద దస్తగిరి, ఏనుగ బాల ఆనంద్, పిల్లిగుండ్ల పెద్ద భీమన్న, ఎస్ఎఫ్ఐ ఖాజా పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని నల్లచెలిమల గ్రామంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు కె.మద్దిలేటిశెట్టి, బి.వీరశేఖర్ మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవాలని కోరారు. సిపిఐ, సిపిఎం మండల నాయకులు సూరి, బజారి, నరసింహులు, భూపేష్, పల్లెదొడ్డి నాగేష్ రాజు, పెద్ద రంగన్న, నాగరాజు, దుబ్బ నరసింహ, కిష్టన్న, లక్ష్మన్న పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని చిన్న కడుబూర్ గ్రామం బస్టాండ్ ఆవరణంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ మాట్లాడారు. చిన్నకడబూరు గ్రామంలో డ్రెయినేజీలను శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. నాయకులు నరసన్న, వీరేష్, డోలు హనుమంతు, రామాంజనేయులు, ముద్ద రంగడు, రాముడు పాల్గొన్నారు.

గోనెగండ్లలో మాట్లాడుతున్న ఆనంద్ బాబు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు
- ప్రతిభ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా

కౌతాళం : ప్రతి విద్యార్థికీ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోగలరని ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా తెలిపారు. గత ఏప్రిల్‌లో రైజింగ్ నాలెడ్జ్ అబాకాస్ ఒలంపియాడ్ ఆదోనిలో నిర్వహించిన డివిజన్ స్థాయి అబాకాస్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన 3, 4, 5వ తరగతి విద్యార్థులకు మొదటి, ద్వితీయ ర్యాంకులను సాధించిన వారిని సోమవారం పాఠశాల యాజమాన్యం అభినందించి మెడల్స్, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో నైపుణ్యం ఉంటుందని, క్రమశిక్షణ, నైతిక విలువలతో సరైన మార్గంలో వెళ్లినప్పుడే విద్యార్థులు అనుకునేది సాధించగలరని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, గణిత ఉపాధ్యాయులు జయలక్ష్మి, రామలక్ష్మి, జ్ఞానేశ్వరి, భీమేష్, పరమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మెడల్స్ అందిస్తున్న కరస్పాండెంట్

ఉత్తమ ఆఫీసర్‌గా ఎంపిడిఒ గీతావాణి
ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఉత్తమ ప్రత్యేకాధికారిగా ఆదోని ఎంపిడిఒ గీతావాణి ఎంపికయ్యారు. మండలంలోని మండగిరి గ్రామ పంచాయతీ తరపున రాష్ట్రంలోనే ఉత్తమ ప్రత్యేకాధికారిగా రాష్ట్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించింది. పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల సందర్భంగా విజయవాడలోని కమిషనర్ చేతులమీదుగా సోమవారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు.

అవార్డు అందుకుంటున్న ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శి

ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న చంద్రశేఖర్

మండలంలోని మండగిరి పంచాయతీ తరపున రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా చంద్రశేఖర్ అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ... మండగిరి పంచాయతీ సిబ్బంది, ప్రతి ఒక్కరీ కృషి, సహకారం వల్ల ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

సిపిఎం నేతృత్వంలో ఉత్తమ పంచాయతీగా పాండవగల్

అవార్డును అందుకుంటున్న పాండవగల్ సర్పంచి ఉమాదేవి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సిపిఎం నేతృత్వంలో ఉత్తమ పంచాయతీగా పాండవగల్ ఎంపిక కావడం ఆనందంగా ఉందని సర్పంచి ఉమాదేవి తెలిపారు. సోమవారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కర్నూలులో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్తమ సేవలు అందించిన పంచాయతీలకు కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఉత్తమ పంచాయతీగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచి ఉమాదేవి తెలిపారు. గత 20 ఏళ్లుగా గ్రామస్తులకు సేవలు అందిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, ఉమాదేవి తెలిపారు. ఏ సమస్య వచ్చినా సిపిఎం ఆధ్వర్యంలో, గ్రామస్తుల సహకారంతో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయిలో గ్రామానికి పేరు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

గ్రామస్తుల కృషి ఉత్తమ అవార్డు
- విరుపాపురం సర్పంచి ప్రహ్లాద్ యాదవ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని విరుపాపురం పంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం గ్రామస్తుల కృషి అని సర్పంచి ప్రహ్లాద్ యాదవ్ తెలిపారు. సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తమ సేవలు అందించిన పంచాయతీలకు అవార్డులు అందజేశారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని సర్పంచి ప్రహ్లాద్ యాదవ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌కు కూడా అందజేశారు. సర్పంచి ప్రహ్లాద్ యాదవ్ గ్రామస్తుల సహకారంతో గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులను వంద శాతం ఏర్పాటు చేసి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు జయ మనోజ్ రెడ్డి, మండల స్థాయి అధికారుల సహకారంతో ప్రజలను భాగస్వామ్యం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.

అవార్డును అందుకుంటున్న సర్పంచి ప్రహ్లాద్ యాదవ్

CHANGE OF NAME

I, VENKATA RAMA (Exisiting Name of spouse as per / Service Documents/ Pension Certificate), spouse of MOGILI PALLI PADIGELAIAH (Name of husband), resident of 58-4 CHIDAMBA RAD STREET, KURNOOL (Address) have changed my name from VENKATA RAMA. (Exisiting Name of spouse as per change of next-of-kin POR/ Service Documents/ Pension Certificate) to MOGILI PALLI VENKATA RAMA (Corrected New Name) as per Affidavit dated 24-4-2023

డాక్యుమెంట్స్ పోయినవి

డి.మహబూబ్‌బాష తండ్రి డి.గఫార్ నాయక్ అనే నేను నా పని మీద సుమారు ఉదయం 11 గంటల సమయమున నా ప్లాటుకు సంబంధిచిన documents No: 12220/205, సర్వే నెం.165/3 గల వాటిని బ్యాగులో ఉంచుకొని నా ఇంటి వద్ద నుంచి కర్నూలు రిజిస్టర్ ఆఫీస్‌కి వెల్లాను. అక్కడ పని ముగించుకని ఇంటికి తిరిగి వస్తూ మార్గ మధ్యలో నా వెంట తెచ్చుకున్న సదరు బ్యాగును తెరచి చూసుకొనగా documents కనిపించలేదు. సదరు documents ఎవరికైనా దొరికిన ఈ క్రింది నెంబర్లుకు సంప్రదించ వలసినదిగా కోరుచున్నాము.

సెల్ : 9849463812

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్.నెం.950/2020

కురువ నన్నూరు వెంకటేశ్వర్లు. ...వాది

-ఎదురి -

ఎస్.చిన్న మాబు సాహెబ్. ...ప్రతివాది

ప్రతి వాదికి దావా సమన్లు

చిన్న మాబు సాహెబ్ తండ్రి యంబాయి మౌలాలి ఇంటి. నెంబరు.1-8, మెయిన్ రోడ్డు, కాల్వ గ్రామం ఓర్వకల్ మండలం కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.1,68,429/-లు ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 03-05- 2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 03-05-2023

పోకల శ్రీనివాసులు,
వాదిపరం న్యాయవాది,
కర్నూలు.



మద్దతు తెలుపుతున్న కురువ సంఘం నాయకులు

కర్తవ్య దీక్షకు కురువ సంఘం మద్దతు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

స్థానిక ఎస్టీ బీసీ కాలేజీ మైదానంలో 'రాయలసీమకు నీళ్లు, నిధులు, ఉద్యోగ నియామకాలు' కర్తవ్య దీక్ష చేపట్టిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కర్నూలు జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి కోశాధికారి కెసి.నాగన్న, నగర అధ్యక్ష, కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణ, ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్‌తో పాటు కురువ సంఘం నాయకులు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా రాయలసీమకు అన్యాయం జరుగుతుందని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పాలకులు పట్టించుకోలేదని అన్నారు., రాయలసీమ నుంచే ఎన్నికైన ముఖ్యమంత్రి రాయలసీమ బాగు పరచిన పాపాన పోలేదన్నారు. ఒక వ్యక్తి ఒక పదవిలో ఉన్నప్పుడు తన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్ష ఉండాలి కానీ నేటికీ 9 మంది రాయలసీమ నుంచి ముఖ్యమంత్రులు అయినప్పటికీ సీమకు రావాల్సిన నీళ్లు, నిధులు, ఉద్యోగ నియామకాలు ఒక్క ముఖ్యమంత్రి కూడా పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎస్ఇ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ప్రజా సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నగర పాలక సంస్థ ఎస్ఇ వేణుగోపాల్ తెలిపారు. సోమవారం కర్నూలు మున్సిపల్ హాల్‌లో స్పందన కార్యక్రమం జరిగింది. ఎస్ఇ బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. రోజా వీధిలో సుంకులమ్మ దేవాలయం వెళ్ళు దారి ఆక్రమణకు గురయిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నరసింహారెడ్డి నగర్‌కి చెందిన మల్లికార్జున తమ వీధికి తాగునీటి సరఫరా సక్రమముగా లేదని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. టెలికాం నగర్‌కి చెందిన జయమ్మ తమకు హౌసింగ్ ఫర్ అల్ పథకం కింద గృహం మంజూరు కాలేదని, గతంలో తాము ప్రభుత్వం నిర్దేశించబడిన రుసుము కట్టామని, తమ ఆర్థిక పరిస్థితి పరిగణలో తీసుకొని, కట్టిన రుసుము తిరిగి ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ ఇంచార్జీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్, ఎం.హెచ్ఒ. డాక్టర్ కె.విశ్వేశ్వర రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్‌వో. జునీద్, సానిటరీ సూపర్వైజర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు దరఖాస్తు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఉన్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ సుందరానందపుచ్చా సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మే 25వ తేదీలోగా యూనివర్సిటీ ఆన్లైన్ వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కాలేయం చుట్టూ రక్తపు గడ్డ

- అత్యవసర శస్త్రచికిత్స చేసిన కర్నూలు కిమ్స్ వైద్యులు
- ఆ భాగానికి రక్తప్రసారం ఆపేందుకు ప్రత్యేక చికిత్స - కర్నూల్ కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మానవ శరీర అవయవాల్లో కాలేయం పాత్ర చాలా కీలకం. ఇది చాలా సున్నితమైనది కూడా. దీనికి సంబంధించిన సమస్యలు ఏమైనా వస్తే అత్యంత నైపుణ్యంతో చికిత్స చేయాలి. అలా కాకుండా ఒకదాని బదులు మరొకటి చేస్తే లేనిపోని సమస్యలు రావడంతో పాటు ప్రాణాపాయం కూడా సంభవించే ప్రమాదముంది. ఇలాంటి ఒక కేసులో కర్నూలు కిమ్స్ వైద్యులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఓ మహిళ ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను కర్నూలు కిమ్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ సూరా జానకిరాం మీడియాకు తెలిపారు.

ఓర్వకల్లుకు చెందిన 43 ఏళ్ల మహిళకు కడుపు నొప్పి ఉండటంతో కొన్ని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లారు. సిటీ స్కాన్ చేయించి చూడగా, లోపల కాలేయం దగ్గర గడ్డ ఉన్నట్లు కనిపించింది. దాన్ని వైద్య పరిభాషలో హిమాంజియోమా అంటారు. వెంటనే ప్రభుత్వాస్పత్రికి వెళ్లగా శస్త్రచికిత్స చేయాలని, అందుకు హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ నుంచి మళ్లీ కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి పంపారు. అయితే అప్పటికే లోపల రక్తం కొంచెం కారి, కాలేయం మీద బొప్పిలా కట్టింది. ఫలితంగా ఆమెకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. సాధారణంగా ఇలాంటి గడ్డలు ఏర్పడినప్పుడు సిటీ స్కాన్ పరిశీలించి నేరుగా శస్త్రచికిత్స చేయాలి. కడుపునొప్పి ఎక్కువ రావడంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి రాగా వెంటనే స్కాన్ చేసి పరీక్షించారు. లోపల రక్తపుగడ్డ ఉందని తెలియడంతో ముందుగా ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ అశోక్ రెడ్డి నేతృత్వంలో యాంజియోగ్రామ్ ద్వారా రక్తపుగడ్డ చుట్టూ ఉన్న రక్తనాళాలన్నింటినీ మందుల ద్వారా బ్లాక్ చేశారు. శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువ కాకుండా ఆపేందుకు ఇలా చేశారు. తర్వాతి రోజు ఉదయం డాక్టర్ జానకిరాం నేతృత్వంలో శస్త్రచికిత్స చేసి మొత్తం గడ్డను తీసేశారు. మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ శృతి కూడా తన సహకారం అందించారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జి కావడంతో పాటు, కుట్లు కూడా విప్పేశారు. ఆమె తన రోజువారీ పనులన్నింటినీ సులభంగా చేసుకోగలుగుతున్నారు.

కాలేయానికి సంబంధించిన ఇలాంటి సమస్యలకు సాధారణంగా హైదరాబాద్, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లో ఉన్న పెద్దపెద్ద ఆస్పత్రులలోనే శస్త్రచికిత్సలు చేస్తారు. కర్నూలు లాంటి ద్వితీయశ్రేణి నగరాల్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. అంత సున్నితమైన అవయవానికి సంబంధించిన సంక్లిష్ట సమస్యను కూడా సులభంగా, అది కూడా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా చేసి, తమ ప్రాణాలు కాపాడినందుకు రోగి, ఆమె కుటుంబసభ్యులు కర్నూలు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యానికి, వైద్య నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్యంగా ఉన్న మహిళతో కర్నూల్ కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం



మహిళ కాలేయం చుట్టూ ఏర్పడిన రక్తపు గడ్డ

బిజెపిని ఓడించడమే లక్ష్యం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

దేశంలో నిరంకుశ పాలనను ఆవలంభిస్తున్న బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్, ఇతర పార్టీలు ఐక్యమవుతున్నాయని పిసిసి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మతోన్మాద శక్తులు మరింత రెచ్చిపోతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న విధానాల వల్ల పేద మధ్యతరగతి ప్రజలు జీవించలేని స్థితిలో ఉన్నారన్నారు. ప్రజలపై రోజురోజుకు పడుతున్న భారాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అందుకే బిజెపి ప్రభుత్వం ఇటీవల రాహుల్ గాంధీపై అక్రమ కేసులను పెట్టించి నిర్బంధాలను ప్రయోగిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపైకి వచ్చి బిజెపికి తగిన బుద్ధి చెబుతామన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూడా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఓడిస్తారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. సమావేశంలో డిసిసి నాయకులు సత్యనారాయణ గుప్తా, బతుకన్న, బజారన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తులసి రెడ్డి

జీతాల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరపాలక సంస్థ యాజమాన్యంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, అప్గ్రేడ్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట రెడ్డి, కర్నూలు నగర అధ్యక్షులు జి.కే.శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి ఎస్. రాముడు కార్యవర్గ సభ్యులు వి. నిర్మల్ కుమార్, రామచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు ఎంఈఓ విజయభాస్కర్‌ను వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే జీతాల చెల్లింపులకు సంబంధించిన సమస్యపై దృష్టి సారించాలని కోరారు.

2కె ర్యాలీ విజయవంతం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : స్థానిక వెంకాయపల్లిలోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల వారు ఆజాది కా అమృత్ మహోత్సవ్ సంబరాల్లో భాగంగా 2కె రన్ పేరిట కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించగా దాదాపు 350 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇ శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, ఛైర్మన్ జివిఎం.మోహన్ కుమార్‌ల సూచనలతో ఈ ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

గడువులోగా పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

స్పందన సమస్యలకు గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పరిష్కరించకుండా తిప్పి పంపకూడదని, తమ పరిధిలో లేని సమస్య అయితే అర్జీదారునికి ఆ కారణం స్పష్టంగా చెప్పాలని సూచించారు. అలాగే రీ ఓపెన్ కాకూడదని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన పరిష్కారం వల్ల ఫిర్యాదులు రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను ఎస్‌పి స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 72 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

- 'కొడుకు, కోడలు బయటకు గెంటెయాలని 10 రోజుల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నారు' అని కర్నూలు ముజఫర్ నగర్‌కు చెందిన బేగ్ ఫిర్యాదు చేశారు.
- 'నా భర్త చనిపోయాడు, నా భర్తకు చెందిన ఆస్తి భాగం ఇవ్వకుండా నా మరిది ఇబ్బందులకు గురి చేస్తున్నాడు' అని కర్నూలు శరీన్ నగర్‌కు చెందిన రాజేశ్వరి ఫిర్యాదు చేశారు.
- 'ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడానికి వెళితే ఒక వ్యక్తి నాకు డబ్బులు డ్రా చేసి ఇస్తానని చెప్పి ఎటిఎం కార్డు మార్చి మోసం చేశాడు' అని కర్నూలు, కల్లూరు మండలంకు చెందిన యు.లక్ష్మన్న ఫిర్యాదు చేశారు.
- 'కొందరు వ్యక్తులు మా పెట్రోల్ బంకు కంపౌండ్ వాలును పగలగొట్టారు. వారిపై చర్యలు తీసుకోవాలి' అని పెద్దటేకూరు కు చెందిన వి. మల్లికార్జున చౌదరి ఫిర్యాదు చేశారు. 'గురుకుల పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకుని మోసం చేశాడు' అని కర్నూలు బి.తాండ్రపాడుకు చెందిన జ్యోతిర్మయి ఫిర్యాదు చేశారు. 'ఎస్ఎల్‌సి గ్లోబల్ ఇండియా లిమిటెడ్ ఫారెక్స్ మార్కెట్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే పర్సంటేజ్ ప్రకారం రెట్టింపు ఆదాయం వస్తుందని నమ్మించి నన్ను మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని న్యాయం చేయండి' అని కర్నూలు బాలాజీ నగర్‌కు చెందిన రామక్రిష్ణ ఫిర్యాదు చేశారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటాద్రి, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

ప్రశంసలు కాదు పైసలు ఇవ్వండి

- సిఐటియు మండల కార్యదర్శి రాముడు

ప్రజాశక్తి - మద్దికెర : పారిశుధ్య కార్మికులకు ప్రశంసలు కాదు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదరిశ రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మద్దికెరలోని జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నెలల తరబడి వేతనాలు కోసం నిరీక్షిస్తున్న పారిశుధ్య కార్మికులకు సన్మానాలతో కడుపు నింపడం సమంజసం కాదన్నారు. స్వచ్ఛభారత్ సిబ్బందికి 10 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. వెంటనే కార్మికులందరికీ పెండింగ్ వేతనాలు, నూతన వస్త్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో పిల్లలు, బాలికలు, గర్భవతులు, మహిళల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం 'రక్తహీనత-నివారణ' కరపత్రాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించి గర్భవతులకు, పిల్లలు, మహిళలు, విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారిని గుర్తించి తగిన చికిత్స, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్ మాత్రలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ట్రెనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డాక్టర్ నిర్మల, సిహెచ్‌వి సూపర్వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'జీనియస్'పై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి సంఘ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : ప్రభుత్వ అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పట్టణంలోని గాంధీ నగర్‌లో ఉన్న జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి సమైక్య నాయకులు కోరారు. సోమవారం తహశీల్దార్ జయన్నకు వినతిపత్రం అందజేశారు. సమైక్య జిల్లా అధ్యక్షులు శేఖర్, డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ మాట్లాడారు. పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాలకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులూ లేవని తెలిపారు. అనుమతులు లేకుండా విద్యాశాఖ అధికారుల కళ్లుగప్పి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని చెప్పి తప్పుడు ప్రచారాలతో రంగురంగుల పాంప్లెట్లతో ఐఐటి, జెఇఇ, నీట్ కోచింగ్ ఇస్తామని చెప్పి విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని చెప్పారు. జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంతోష్, గని, మంజు పాల్గొన్నారు.

దివాకర్ ప్రకటనల వెనుక ప్రభుత్వ హస్తం

- ఎపి జెఎసి అమరావతి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ఏపి రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పేరుతో దివాకర్ ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుపై చేసిన ప్రకటనల వెనుక ప్రభుత్వ హస్తం ఉందని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన కలెక్టరేట్లో విలేకరులతో మాట్లాడుతూ దివాకర్ ఒక ప్రెస్‌మీట్ పెట్టి, ఏపీ జెఎసి అమరావతి నిజాయితీగా చేస్తున్న ఉద్యమంపై అనవసర విమర్శలు చేశారన్నారు. ఉద్యోగుల అపరిష్కృత డిమాండ్ల సాధనకు బొప్పరాజు నేతృత్వం వహిస్తున్న ఏపీ జెఎసి అమరావతి గత మార్చి 9 నుండి మొదలు పెట్టిన ఉద్యమం రోజు రోజుకు తీవ్రతరం అవుతున్న దశలో ప్రభుత్వం ఆత్మరక్షణ ధోరణిలో పడిందన్నారు. అందుకే ఆఘ మేఘాల మీద ఒక స్క్రిప్ట్ తయారు చేసి బంటు నంబర్-2 (దివాకర్) లాంటి దారిన పోయే దానయ్యతో స్టేట్మెంట్లు ఇప్పిస్తూ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని తమకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దివాకర్ లాంటి వ్యక్తులు చేసే చిల్లర ప్రకటనలకు భయపడేది లేదన్నారు. ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

మోడీని గద్దె దింపుదాం

- వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి - పత్తికొండ

కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల ప్రధాని మోడీని గద్దె దింపి ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీలకతీతంగా అందరం కలిసి ముందడుగు వేద్దామని ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డిలు కోరారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో వామపక్ష నాయకులు ప్రచార భేరి బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని, ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు ఏమాత్రం నెరవేర్చకపోగా, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు పూనుకోవడం దారుణమన్నారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 26న పత్తికొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్‌లు హాజరవుతారని తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దస్తగిరి, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, మాదన్న, సుంకన్న, నరసింహులు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ : కరపత్రాలు విడుదల చేస్తున్న వామపక్ష నాయకులు

బొంది మడుగులలో ప్రచార భేరి జాత

తుగ్గలి : కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం, సిపిఐ ప్రచార భేరి జాతా బొంది మడుగుల, లింగనేని దొడ్డి గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రాములు, సిపిఎం మండల కార్యదర్శి సుల్తాన్, గురుదాసు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, రైతు సంఘం రంగరాజు, సిఐటియు రంగస్వామి పాల్గొన్నారు.

ఉల్చాలలో సిపిఎం ప్రచార భేరి కార్యక్రమం

కర్నూలు క్రైమ్ : ప్రధాని మోడీ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి హుస్సేనయ్య, మండల నాయకులు రాఘవేంద్ర, సభ్యులు ప్రకాష్, కిషన్, రాము, అంజి, శివ, రఘువరన్, శ్రీనివాసులు, రాజు, పెద్దలు వెంకటయ్య, నాగన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉల్చాలలో సిపిఎం ప్రచార భేరి కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగన్ పాలన జనరంజకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో నవరత్నాలు పథకాన్ని అమలు చేస్తూ సిఎం జగన్మోహన్ రెడ్డి పాలన జనరంజకంగా చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 27వ వార్డ్ 68వ సచివాలయం పరిధిలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, స్థానిక వార్డ్ కార్పొరేటర్ పల్లె శారద, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంత్ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, సంగాల సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్, వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఏపి వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, నాయకులు తిరుపాల్, వైజా బాల చంద్రారెడ్డి, పెద్దన్న, పల్లె శ్రీనాథ్ రెడ్డి, కర్నాటి పుల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సిద్దు, సుధాకర్ రెడ్డి, సాయి, పెద్ది, రాఘవ, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలను పెంచుకోవాలని ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు విశ్వాస నాయకత్వ లక్షణాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ యు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తప్పనిసరిగా తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుండాలన్నారు. ప్రత్యాన్ టెక్నాలజీస్ సీఈవో సుబ్రహ్మణ్య కుమార్, సాంకేతిక అధికారి కృష్ణ కుమార్‌లు కూడా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, స్పెషల్ ఆఫీసర్ వై.పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి - తుగ్గలి : మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో వెలసిన పార్వతి పరమేశ్వర కళ్యాణ రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ధర్మకర్తలు గోపాల్ రెడ్డి, డీలర్ శ్రీనివాసులు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు పాటిల్ ప్రభాకర్ రెడ్డి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. అలాగే మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గిరక బండి పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సిఐడి అడిషనల్ డిజిపిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూలు సిఐడి (రీజనల్ ఆఫీస్) ప్రాంతీయ కార్యాలయం పరిశీలన (ఇన్స్పెక్షన్) సందర్భంగా సోమవారం కర్నూలు బి.క్యాంపులోని పోలీసు అతిథి గృహానికి చేరుకున్న సిఐడి విభాగ అధిపతి అడిషనల్ డిజిపి ఎన్.సంజయ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

ఉత్తమ సర్పంచులకు సన్మానం

ప్రజాశక్తి - తుగ్గలి : పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎల్లమ్మ గుట్ట తండా, గిరిగెట్ల, ముక్కెళ్ల గ్రామపంచాయతీ సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ప్రభుత్వం గుర్తించినట్లు ఎంపీడీవో ఎస్‌ఎం భాష సోమవారం తెలిపారు. ఎల్లమ్మ గుట్ట తండా ఇన్చార్జి సర్పంచు జయరామ్ నాయక్‌కు కర్నూలులో, గిరిగెట్ల, ముక్కెళ్ల సర్పంచులు విజయలక్ష్మి, సుజాతలకు తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి వీరరాజు మాట్లాడుతూ సర్పంచులు గ్రామంలో పారిశుధ్యం, వీధి లైట్లు తదితర పనులు సక్రమంగా చేసినందుకు ప్రభుత్వం అవార్డు అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ రామ వెంకటేశ్వర్లు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి కార్తీక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైన గోపాల్‌ను జిల్లా కలెక్టర్ సృజన సన్మానించి సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు.

నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గూడూరు

తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సోమవారం మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ రవికుమార్, ఏఈ నరసింహులుకు వినంతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుడ్డెంగలి రేమట సురేష్, కోడుమూరు షాషావలి మాట్లాడుతూ రూ. 54 కోట్లతో అమృత్ పథకం కింద చేపట్టిన సమ్మర్ స్టోరేజ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నీటి సమస్యను పరిష్కరించి పట్టణవాసుల కష్టాలను తీర్చాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : 2023-24 సంబంధించిన ఉమ్మడి కర్నూల్ జిల్లాలో పాఠ్యపుస్తకాల పంపిణీని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డి ప్రారంభించారు. నగరంలోని స్థానిక బళ్లారి చౌరస్తా సమీపంలో ఉన్న టెక్స్ట్ బుక్స్ గోడౌన్ నుండి మండల కేంద్రాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలో ఉండే కమిటీ వీటిని రిసీవ్ చేసుకుని జాగ్రత్తపరచాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఈ పుస్తకాలను పంపిస్తున్నట్లు డిఇఓ తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలకు కర్నూలు గోడౌన్ ద్వారానే పంపిస్తున్నట్లు తెలిపారు. జగనన్న విద్యా కానుకలో భాగంగా పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు, పుస్తకాలను రిసీవ్ చేసుకున్న వెంటనే యాప్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. 2023-24 సంవత్సరానికి మొత్తం 51,72,021 పుస్తకాలు అవసరం కాగా మొదటి స్పెల్‌లో 15,22,630 పుస్తకాలు వచ్చాయని, వాటిని వెంటనే మండల స్టాక్ కేంద్రాలకు పంపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠ్యపుస్తకాల విభాగం మేనేజర్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలి : వ్యకాస

ప్రజాశక్తి - ఆస్పరి : జాతీయ ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ములుగుందం గ్రామంలోని ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు, కిట్లు ఏర్పాటు చేయాలని, లేకపోతే కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ప్రతి జాబ్ కార్డుకు 200 రోజులు పని దినాలు కల్పించాలని తెలిపారు. లేకపోతే ఉపాధి కూలీలతో కలిసి సచివాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. వ్యకాస మండల నాయకులు రామాంజనేయులు, సల్మాన్, రామన్న, శేఖర్ పాల్గొన్నారు.

ముస్లిం, మైనారిటీల రిజర్వేషన్లు తొలగిస్తామనడం

బిజెపి దురహంకారానికి ప్రతీక

- మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : ముస్లిం, మైనార్టీల రిజర్వేషన్లు తొలగిస్తామనడం బిజెపి అహంకారానికి ప్రతీక అని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు సి.రంగయ్య మండిపడ్డారు. సోమవారం జిల్లా నాయకులు మల్లేష్, ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు ఉసేనప్ప, కార్యనిర్వాహక అధ్యక్షులు మురళీ కృష్ణ అధ్యక్షతన రంగయ్య మాట్లాడారు. ఉన్న రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు, ముస్లింలకు మధ్య దూరం పెంచడానికి ఎన్నికల డ్రామా అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ముస్లింల రిజర్వేషన్లు తొలగించడం ఎవరి తరం కాదని, అది వారికి అంబేద్కర్ ఇచ్చిన వరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కలిసికట్టుగా బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపుతారని హెచ్చరించారు. జిల్లా నాయకులు మల్లేష్, అంజినయ్య, శ్రీను, నరసింహ, వీరాంజి, బలరాం, రాము పాల్గొన్నారు.

మెగా పీపుల్ సర్వేకు ఆదరణ

- వైసిపి నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

వైసిపి నిర్వహిస్తున్న మెగా పీపుల్ సర్వేకు విశేష ఆదరణ ఉందని వైసిపి కర్నూలు నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో పలువురు వైసిపి కార్పొరేటర్లు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా పీపుల్స్ సర్వేను రాష్ట్ర వ్యాప్తంగా ఏడవ తేదీన ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా వైసిపి నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు ఏడు లక్షల మందికి పైగా పాల్గొన్నారని చెప్పారు. ఇప్పటివరకు 15 లక్షల ఇళ్లను సందర్శించారన్నారు. ఒక కోటి 65 లక్షల కుటుంబాలను లక్ష్యంగా కాగా కోటి కుటుంబాలను సందర్శించామన్నారు. లక్షల మిస్డ్ కాల్స్ నేరుగా ముఖ్యమంత్రికి ప్రజలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా తమ ఇండ్లకు ఆహ్వానిస్తూ స్టిక్కర్లను ఇండ్లకు అతికించుకున్నారన్నారు. ఈ కార్యక్రమం 29వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షాషావలి, విజయలక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ నయీమ్, డీఏంసీ మెంబర్ ప్రభుదాసు, నాయకులు హకీం, ఖాదర్, శేష యాదవ్, కేదార్నాథ్, సూర్యుడు, ఫిరోజ్, చిన్న బాబు, రాజేష్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.